హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని తొర్రివేముల గ్రామానికి చెందిన కుమ్మరి గురు ప్రసాద్ ను హత్య చేసిన కేసులో ప్రొద్దుటూరు రెండవ అదనపు కోర్టు ముద్దాయిలు 5 మందికి జీవిత ఖైదు మరియు 2 లక్షలు జరిమానా విధించినట్లు మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి గురువారం సాయంత్రం విలేఖరు లకు తెలిపారు. ఈ సందర్భంగా యస్. ఐ మాట్లాడుతూ జనవరి 24 వ తేదీ 2019 సంవత్సరము తొర్రివేముల గ్రామానికి చెందిన గురు ప్రసాద్ న భార్య అయిన కుమ్మరి ప్రమీల తో అదే గ్రామానికి చెందిన తీట్ల సురేష్ అక్రమ సంబంధం పెట్టుకొని బేల్దారి పనికి పోయి మధ్యాహ్నం భోజనానికి తొర్రివేములకు వస్తున్న గురు ప్రసాద్ ను ముద్దాయిలు తీట్ల సురేష్ అలియాస్ ఆటో సూరి, పెద్దిరాజు,సాకలి గురుస్వామి, మాదిగ ప్రతాప్, కుమ్మరి ప్రమీల బాబాసాబ్ బావి దగ్గర అందరు కలిసి వెంబడించి హత్య చేసినట్టు రుజువు అవ్వడంతో కోర్టు ముద్దాయిలకు శిక్ష విధించినట్టు యస్ ఐ తెలిపారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 10, జనవరి 2025 | 8 పేజీలు

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

- ముఖ్య అతిథులుగా హాజరైన సినీ నటులు బ్రహ్మానందం, కిరణ్ అబ్బవరం

-ఘనంగా అన్నమాచార్య యూనివర్సిటీ రజతోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీ రజతోత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రముఖ సినీ హాస్య నటుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కే. బ్రహ్మానందం, కళాశాల పూర్వపు విద్యార్థి మరియు ప్రముఖ తెలుగు సినీ హీరో కిరణ్ అబ్బవరం గౌరవ అతిథులుగా మరియు విశ్వవిద్యాలయ చాన్సులర్ డాక్టర్ చొప్ప గంగిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఎన్ మల్లికార్జున్ రావు తన స్వాగత ప్రసంగంతో ఆరంభించారు. ఈ రజతోత్సవ వేడుకలకు హాజరైన ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. బండారు దత్తాత్రేయ గారి చేతులమీదుగా అన్నమాచార్య యూనివర్సిటీ లోగోను ఆవిష్కరించారు. అనంతరం యూనివర్సిటీ గీతాన్ని లాంచనంగా విడుదల చేశారు. ఈ వేడుకలో భాగంగా కళాశాల "ఒక మొక్కగా ప్రారంభమై ఏ విధంగా ఈరోజు విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకుందో" తెలుపుతూ 25 సంవత్సరాల వైభవాన్ని పుస్తక రూపంలో "ఎకో ఆఫ్ ఎక్సలెన్స్" పేరిట గవర్నర్ బండారు దత్తాత్రేయ గారిచే ఆవిష్కరించి పుస్తక ప్రతులను వేదికపై ఉన్న పెద్దలకు అందజేశారు. ఈ వేడుకలో భాగంగా విద్యార్థులు తమ గాన,నృత్య మరియు ర్యాంపు వాంకుల లైవ్ పెర్ఫార్మన్స్ తో వేడుకకు హాజరైన అతిధులు మరియు తోటి విద్యార్థులను కట్టిపడేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా తాళ్లపాకలో ఇలాంటి ఉన్నతమైన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పినందుకు చొప్ప గంగిరెడ్డిని అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశిస్తూ ఆయన ఏ రంగంలోనైనా ఎదగాలంటే పట్టుదల కృషి అవసరం అని విద్యార్థులు వాటిని అలవర్చుకొని భారతదేశాన్ని ఉన్నత స్థానంలోకి తీసుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. దత్తాత్రేయ అన్ని దానాలలో కన్నా విద్యా దానం గొప్పదని ఇలాంటి విశ్వవిద్యాలయం నెలకొల్పి విద్యాదానం చేస్తున్న వారి కృషిని కొనియాడారు. ఈ రోజుల్లో నిరుద్యోగం పేదరిక నిర్మూలనకు విద్య ఒక ఆయుధంగా చేసుకొని ఉద్యోగాన్వేషణ కాకుండా ఉద్యోగ కల్పన వైపు యువత ముందుకు వెళ్లాలని సూచించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని తేవడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పాత్రను కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ ద్వారా మూడు కోట్ల ఉద్యోగాలు భారతదేశానికి భవిష్యత్తులో రాబోతున్నాయని యువత వాటిని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందం తన ప్రసంగంలో గురువు యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ గురువు విద్యార్థులను అజ్ఞానం నుంచి జ్ఞానం వైపుకు తీసుకెళ్లే వారధులు అన్నారు. విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని -5లో

జిల్లా అభివృద్ధికి

సమన్వయంతో పనిచేయాలి

ఎంపి మిథున్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేయాలని రాజంపేట పార్లమెంటు సభ్యులు మరియు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ పివి మిథున్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ నందలి పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంటు సభ్యులు చైర్మన్ పి.వి. మిథున్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట, తంబళ్లపల్లె శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, చిత్తూరు, వైఎస్ఆర్ జడ్పీ చైర్మన్ లు శ్రీనివాసులు, శారద హాజరయ్యారు. సమావేశంలో రాజంపేట పార్లమెంటు సభ్యులు, చైర్మన్ పి.వి.మిథున్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొదటిసారిగా సమావేశం నిర్వహించడం సంతోషకరం. జిల్లాలో కేంద్ర రాష్ట్ర పథకాలు వినాయక పథకాలను నిర్వహిస్తున్నాయి. వాటి అమలు, పథకాల అమలకు రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలి, క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఏ విధంగా నిధులు సమర్ధవంతంగా ఉపయోగించాలన్నది ముఖ్య ఉద్దేశ్యం. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీరాజ్ సంస్థలు, మున్సిపల్ బాడీ స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరి మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా జిల్లా అభివృద్ధి సమన్వయ, -5లో

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి : కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగర పరిధిలోని అన్ని ప్రాంతాలలో రోడ్లు కాలువలు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి అధికారులకు ఆదేశించారు గురువారం మార్నింగ్ విజిట్ లో భాగంగా నాగరాజు పేట, సెవెన్ రోడ్ సర్కిల్, పక్కిరుపల్లి జిల్లా పరిషత్ అన్న క్యాంటీన్లోనూ శానిటేషన్ విభాగా అధికారులు , ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. నాగరాజు పేట సన్రైజ్ హాస్పిటల్ వద్ద ఉన్నటువంటి డ్రైన్ నందు వ్యర్థాలను తక్షణమే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని డ్రైనేజీల నందు సిల్ట్ ఎప్పటికప్పుడు తీసివేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఇన్చార్జిస్ సానిటరీ ఇన్స్పెక్టర్ చంద్ర , సానిటరీ సెక్రటరీ దేవి ని ఆదేశించారు. జిల్లా పరిషత్ అన్న క్యాంటీన్ సమీపంలో ఉన్నటువంటి చెత్త పాయింటును తక్షణమే శుభ్రం చేయిం చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ , ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగు సుబ్బయ్య ,పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ప్రభుత్వం సీరియస్

జగనన్న కాలనీల్లో పరిశీలన- జమ్మలమడుగు, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో 82 చోట్ల నాణ్యతా విభాగం ఆధ్వర్యంలో తనిఖీలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల్లో పనులు చేయకుండానే బిల్లులు మంజూరు చేయించుకున్నారన్న ప్రభుత్వం దృష్టి సారించింది. అప్పట్లో టెండర్లు పిలవకుండానే నామినేషన్ పద్ధతిన కాలనీల్లో తాత్కాలిక పనులను చేపట్టిన విషయం తెలిసిందే. అయితే చాలా చోట్ల పనులు చేయలేదన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో వాస్తవ పరిస్థితిపై సమగ్ర పరిశీలన చేయడం ద్వారా వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ప్రత్యేకంగా 5 బృందాలతో పరిశీలనకు ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గంలోని ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, ముద్దనూరు, మైలవరం, పెద్దముడియం మండలాలతో పాటు ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రాజుపాలెం మండలంలో పరిశీలన నిమిత్తం పంచాయతీరాజ్ నాణ్యతా విభాగం డీఈ రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బృందాన్ని నియమించారు. ఈ బృందం 82 చోట్ల పనులు జరిగిన ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించనున్నారు. జగనన్న కాలనీల్లో తొలుత కొండలు, గుట్టల ప్రాంతం, ఇతర చోట్ల ఎగుడుదిగుడుగా -5లో

నేడు తహసిల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్ : ఎన్నికల హామీ మేరకు అర్హులైన పేదలకు రెండు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని నేడు శుక్రవారం కడప తాహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని సిపిఐ కడప నగర కార్యదర్శి యన్.వెంకటశివ పేర్కొన్నారు. గురువారం నగరంలో వివిధ ప్రాంతాల్లో సొంతిల్లు లేని వాళ్ళకి ప్రభుత్వ ఇళ్ల స్థలాల కోసం అర్జీలు రాయించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా గత నెలలో సచివాలయ వద్ద ఇళ్ల స్థలాలు అర్జీలు పేదలతో దరఖాస్తు చేయించామన్నారు.గతంలో దరఖాస్తు చేసుకోని వారంతా శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అర్జీలు సమర్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ ము ఎన్నికల హామీని నెరవేర్చాలని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి 7 నెలలు పూర్తికావస్తున్నప్పటికి ఇళ్లస్థలాలు గురించి మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికి ఇళ్ల స్థలాలు లేని పేదలు కోకొల్లలుగా వున్నారని వెంటనే అర్హత కలిగిన పేదలకు స్థలాలతో పాటు ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొంతిల్లు లేని వారంతా నేడు శుక్రవారం వ్యక్తిగత అర్జీలతో కడప మండల తాహసిల్దార్ కార్యాలయం వద్దకు రావాలని వారు కోరారు.

అంతర్జిల్లా యువ వినిమయలో కడప విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆటానామస్) విద్యార్థులు విశాఖ పట్నంలో జన వరి 2 నుండి జనవరి 6, 2025 వరకు నిర్వహించబడిన అంతర్-జిల్లా యువ వినిమయ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం యువజన వ్యవహారా లు క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహిం చింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మహేష్ (బీకాం 2వ సంవత్సరం), కాశీ (బిఎస్సీ 2వ సంవత్సరం) అశోక్ (బిఎస్సీ 2వ సంవత్సరం) విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొని కళాశాల ప్రతిష్టను మరింత పెంచారని అభినందించారు. మా కళాశాల విద్యార్థులు ఇలాంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడం, తరగతి గదుల కంటే బయట మరింత నేర్చుకోవడానికి చూపే ఆసక్తి, సమాజ సేవలో చూపిస్తున్న నిబద్ధత ప్రశంసనీయమైనవని వారిపై మేము గర్విస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అంకాల నాగరాజు, శివరామకృష్ణ, రమేష్ కుమార్ యాదవ్, అధ్యాపకులు సుబ్బయ్య, డాక్టర్ నీలయ్య, నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతి అయిన చెరుకు తోట

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని చెమళ్ళపల్లి గ్రామ పొలంలో సాగు చేసిన చెరుకుతోట బుధవారం సాయంత్రం అగ్నికి ఆహుతి కావడంతో దాదాపు రెండు లక్షల రూపాయలకు పైగా పంట నష్టం జరిగినట్లు రైతు ఆవేదన చెందుతూ తెలిపాడు. వివరాల ప్రకారం చెమళ్ళపల్లి గ్రామానికి చెందిన ఆలమూరు పీరయ్య అనే రైతు సాగుచేసిన ఎకరా చెరుకు పంట విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురి కావడంతో చెరుకు తోట మొత్తం పూర్తిగా దగ్ధమైంది. చేతికొచ్చిన పంట పూర్తిగా అగ్నికి ఆహుతి అవడంతో రూ.2 లక్షల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన చెందారు. ఎటువంటి ఆసరా లేని మాకు చెరుకు పంటను దశలవారీగా చెరుకు రసం అమ్ముకునే షాపులకు టన్నుల ప్రకారం అమ్ముకుంటూ సొమ్ము చేసుకొని జీవనం గడుపుదాం అనుకుంటే విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో చెరుకు తోట అగ్నికి ఆహుతి అవడంవల్ల మేము పూర్తిగా ఇబ్బందులను ఎదురుకోవాల్సి వస్తుందని కంటతడి పెడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. మమ్ములను ప్రభుత్వమే స్పందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

వినరో భాగ్యము విష్ణు కథ

నేడు వైకుంఠ ఏకాదశి

విశాలాంధ్ర-పులివెందుల: వైకుంఠ ఏకాదశి హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వ దినంగా పరిగణించబడు తుంది. ఈ రోజును వైష్ణవులు ప్రత్యేకంగా పాటిస్తారు, ఎందుకంటే ఇది శ్రీవిష్ణు మూర్తి పూజకు అంకితమై ఉంటుంది. వైకుంఠ ఏకాదశి శుక్లపక్ష ఏకాదశి రోజున (మార్గశిర మాసంలో) జరుపుకుంటారు. ఈ రోజున విశేషంగా వైకుంఠ ద్వారాలు తెరుచుకుంటాయనేది విశ్వాసం, ఇది భక్తులకు మోక్ష ప్రాప్తికి ద్వారం అని పిలుస్తారు. పురాణాల ప్రకారం, ఈ పర్వదినానికి సంబంధించిన కథ మహాభారతంలో కూడా చెప్పబడింది. కథ ప్రకారం, దేవతలు మరియు అసురుల మధ్య జరిగిన సముద్ర మథనంలో అమృతం కోసం పోటీ జరిగింది. ఈ సందర్భంలో శ్రీవిష్ణువు భక్తులకు రక్షణగా మరియు వారికి మోక్షం ప్రసాదిం చేందుకు వైకుంఠ ద్వారాలను తెరవడమే ఈ రోజుకు ప్రధాన ఉద్దేశం. కాగా ఈ వేడుకలను పురస్క రించుకుని పులివెందుల పట్టణంలో పురాతన కాలం నాటి శ్రీరంగనాథ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలకు అన్ని ర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ సుధీకర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ వేకువ జామున నుంచే భక్తులకు ఉత్తరద్వార దర్శన సౌకర్యం కల్పించామన్నారు. అలాగే దినేష్ మెడికల్ స్టోర్ యజమాని మేడం దినేష్‌కుమార్‌గుప్తా నేతృత్వంలో ఉదయం 10గంటలకు స్వామి కల్యాణం జరిపిస్తామన్నారు. భక్తుల స్వామి వారిని దర్శించు కుని దైవానుగ్రహం పొందాలని ఆయన కోరారు.

అమిత్‌షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: కేంద్ర మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,మంత్రి పదవికి రాజీనామా చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. 25 విభాగాలు, 12 షెడ్యూలు, 448 అధికర ణలతో కూడిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం అని కొనియాడారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, గణతంత్ర రాజ్యం అనే నాలుగు స్తంభాల మీద, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అనబడే నాల్గు దూలాలు మీద భారత రాజ్యాంగ సౌధం నిర్మించ బడిం దన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి,ప్రపంచ మేధావి, సంఘ సంస్కర్త,భారత రత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగం రచించబడింది. అటువంటి మహనీయుని అవమాన పరుస్తూ,తక్కువ చేస్తూ బిజెపి అగ్ర నేత,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా వ్యాఖ్యానించడం గర్హ నీయం,శోచనీయం అన్నారు. అందువల్ల అమిత్ షా దేశ ప్రజలకు క్షమా పణ చెప్పాలని, మంత్రి పదవికి రాజీనామా చేయాల ని డిమాండ్ చేస్తూ వేంపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామ కృష్ణ,బద్రీనాథ్, ఉత్తన్న,వేమ య్య,వెంకటేష్, మహ బూబ్ బాషా, నాగరాజు, మదార్, సాయి, వినయ్,వెంకట్,తేజ, లడ్డు,హేమంత్ పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీక:ఎంఈఓ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రస్తుతం చదువు ఉన్న పోటీ ప్రపంచంలో క్రీడలు చాలా ముఖ్యమని అవి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయనీ ప్రముఖులు తెలిపారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పట్టణంలో నెహ్రూ యువ కేంద్రం సారథ్యంలో సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్,యువ బ్లడ్ డోనార్స్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పతంగి రామన్న ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది అని సురేంద్ర మరియు ప్రసాదులు తెలిపారు. అనంతరం గెలుపొం దిన విద్యార్థుల టీంకు (దేవగుడి జడ్పీ హైస్కూల్)విన్నర్ కు బహుమతి 5000,(పి.ఆర్ హై స్కూల్) రన్నర్స్ కు 3000 ప్రైజ్ మనీ,మెడల్స్, తృతీయ స్థానం సాధించిన(విశ్వ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్) జట్టుకు మెమొంటో ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల విద్యా శాఖ అధికారి రమణారెడ్డి ప్రస్తుత ప్రపంచంలో చదువు అనే పోటీ తత్వం పెరిగి పిల్లలు, విద్యార్థులకు మానసిక ఒత్తిడి కి గురి అవుతున్నారు. చదువు తో పాటు ఆటలు కూడా విద్యార్థులకు చాలా ముఖ్యం అన్నారు. ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నటువంటి సురేంద్ర చారిటబుల్ ట్రస్టు సురేంద్రకు మరియు యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ప్రసాద్ కు అభినం దనలు తెలియజేస్తు న్నా మన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురి కాకుండా శరీర దృఢతవానికి కూడా చాలా ఉప యో గం అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని యువ శక్తి ఒక్క మన దేశంలోనే ఉన్నది అన్నారు. మిగత ఆటలలో కూడా మంచి ఆటలు ఆడి జిల్లా స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో మంచి స్థానాలు సాధించాలి అన్నారు. కార్యక్రమంలో పీఈటీలు మురళి, సంజీవ పాల్గొన్నారు.

నేడు ఉలిమెల్లలో బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని ఉలిమెల్ల గ్రామంలో శుక్రవారం బండలాగుడు పోటీలను నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని ఈ పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. పోటీలలో పాల్గొనే వారు రూ500లు ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉందన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ. 50వేలు, ద్వితీయ రూ. 40వేలు, తృతీయ రూ. 30వేలు, నాల్గవ రూ. 20వేలు, ఐదవ రూ. 10వేలు, ఆరో బహుమతి రూ. 6వేలు చెల్లిస్తామని తెలిపారు. అలాగే ఉయం 9గంటల నుంచి అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6గంటల నుంచి కోలాటం ప్రదర్శన ఉంటుందన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించాల నుకునే భక్తులు 9441095542 నంబరుకు ఫోన్‌పే ద్వారా చెల్లించవచ్చని వారు వెల్లడించారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

హోటల్లో తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేలు పట్టణ పరిధిలోనిపలు హొటల్‌లను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఫ్రిడ్జ్‌లో నిల్వమించిన మాంసము గుడ్లకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వండి ఫ్రిడ్జ్‌లలో నిల్వ చేసిన ఆహార పదార్థాలు అమ్మితే జరిమానా విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం నెల్లూరురోడ్డులో పలు హొటళ్ళ తనఖీ చేయగా ఒక చోట ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచిన ముందు రోజు వండిన బిర్యానిలోని మాంసపు ముక్కలు కుళ్ళిన కోడిగుడ్లు గుర్తించి జరిమానా విధించామన్నారు. శానిటేషన్ సెక్రటరీలు తరచుగా హొటల్లలో తనిఖీ చేస్తూ వుండాలని కమీషనర్ సూచించారు. హొటల్లో నందు పరిశుభ్రత చాలా ముఖ్యం అన్నారు. చెడిపోయిన,కుళ్లిన ఆహార పదార్థాలు హొటళ్లలో వుంటే చర్యలు తీసుకుంటామన్నారు. హొటల్ నుండి వచ్చే చెత్త వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లో బయట వేయకుండా చెత్త సేకరణ వాహనాలలో మాత్రమే వేయవలెను. ఈకార్య క్రమంలో కమీషనర్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్‌లు శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (BPCL) వారు సర్వే నంబర్ : 172A/2 వెలిదండ్ల గ్రామం, లింగాల మండలం, వైయస్సార్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ 1178 చదరపు మీటర్ల విస్తీర్ణం ఉత్తరం : జి వెంకటరెడ్డి భూమి దక్షిణం : పార్నపల్లి నుండి పులివెందుల రోడ్డు తూర్పు : జి వెంకటరెడ్డి భూమి పడమర : జి వెంకట్ రెడ్డికి చెందిన భూమి హద్దులుగా గల స్థలంలో రిటైల్ ఔట్ లెట్ నెలకొల్పుటకు ప్రతిపాదిస్తున్నాడని తెలియజేయడమైనది. ఇందు నిమిత్తం గంగిరెడ్డి వెంకట్రెడ్డి తండ్రి గంగిరెడ్డి రామిరెడ్డి వెలిదండ్ల గ్రామం, లింగాల మండలం, వైఎస్సార్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండి సదరు భూమి లీజుకు తీసుకోబడుచున్నది. సదరు ఆస్తిపై ఏ విధంగానైనా, ఏమైనా హక్కు లేదా క్లెయిమ్ కలిగిన ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ (వ్యవస్థీకృత లేదా వ్యవస్థీకృతం కానీ) నేటి నుండి 7 రోజులు గా తమ క్లైమ్ కు మద్దతుగా సంబంధిత చిరునామాలో దిగువ సంతకు దారుడువారికి తెలియజేయవలెను.

సంప్రదించుట కొరకు :
టెరిటరీ మేనేజర్ (రిటైల్) నెల్లూరు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్
26-3-171/1 బీవీ నగర్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు సిటీ,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 524004

నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బద్వేలు : అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు సాగు భూమి మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు బద్వేల్ నియోజక వర్గంలోని మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ తెలిపారు. గురువారం సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల పక్షాన నిలబడి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని అంతవరకు సిపిఐ అవిశ్రాంత పోరాటం నిర్వహిస్తుంది అనితెలిపారు. ఈ సమావేశం లో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వి రమణ, గూడూరు పెంచలయ్య, విజయమ్మ పట్టణ నాయకులు పొంగూరు నాగరాజు, ఇమ్మానియేల్, ఏఐవైఎఫ్ నాయకుడు ప్రభాకర్, సమితి సభ్యులు రామసుబ్బారెడ్డి, నరసయ్య, ఓబులపతి మోహన్ రెడ్డి, రవణ నవనీతమ్మ, పోతురాజు రమణ, తదితరులు పాల్గొన్నారు.

రితీష్ రెడ్డి సమక్షంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న మంచూరు

విశాలాంధ్ర- అట్లూరు : బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకుడు మంచూరు సూర్య నారాయణ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి సమక్షంలో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకు న్నారు. ఈ సందర్భంగా నియోజవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, మంచూరు సూర్యనారాయణ రెడ్డిని అభినందించారు. టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని రితీష్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకుడు సూర్యనారాయణ రెడ్డి, అట్లూరు మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి,అట్లూరు మండల క్రియాశీ నాయకు లు అరవ శ్రీనివాసులు రెడ్డిలు మాట్లాడుతూ బద్వేల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి లో ముందు ఉంచడానికి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి చేస్తున్న కృషి అమోఘం అన్నారు. అదేవిధంగా శాశ్వత సభ్యత్వం తీసుకున్న తర్వాత బాధ్యత మరింత పెరిగిందని పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని మంచూరు చెప్పుకొచ్చారు.

వికాస్ పాఠశాలకు సంక్రాంతి శోభ

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణం కదిరి వెళ్లే మార్గంలో ఉన్న వికాస్ పాఠశాలకు సంక్రాంతి శోభ సంతరించు కుంది. పాఠశాలలో గురు వారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలను రంగవల్లుల తో మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ప్రతి ముగ్గులో విద్యార్థుల కళాత్మకత స్పష్టంగా ప్రతిఫలించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవికుమార్ రెడ్డి విద్యార్థుల కళా నైపుణ్యాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు వారి సాంస్కృతిక అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరినీ అభినందించారు. అనంతరం ముగ్గుల పోటీ ల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఆయన బహుమతులను అందజేశారు.

ముస్తాబైన శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం



విశాలాంధ్ర-నందలూరు : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం వైకుంఠ ఏకా దశికి ముస్తాబయింది. తూర్పు ద్వారం నుండి7 వైకుంఠ ద్వారాలతో స్వామివారి దర్శనం ఏర్పాట్లను టీటీడీ వారు పూర్తి చేశారు. పెద్ద సంఖ్యలో హాజరయ్యే భక్తులకు ఎటువంటి లోటు పాట్లు లోను కాకుండా అన్ని సౌకర్యా లను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కెజిపల్లిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. గురువారం పాఠశాలకు (సంక్రాంతి సెలవలు) చివరిదినం కావడంతో ప్రధానోపాధ్యాయుడు రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఏడాది తొలిపండుగ కావడంతో గ్రామస్తులు కూడా సంబరాల వైపు మొగ్గుచూపారు. రంగవల్లులు, మామిడితోరణాలతో పాఠశాల పండుగ వాతావరణం కనిపించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈవో శారదాదేవి సంబరాలను తిలకించారు. అనంతరం రేగుపండ్లతో చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆమె బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మిగౌరి, ప్రశాంతి, అంజలి, మారుతీ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ శివకుమార్, సీఆర్పీ సురేంద్ర నాథ్‌రెడ్డి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లె చైతన్య పాఠశాలలో.. : వేంపల్లె శ్రీచైతన్య పాఠశాలలో గురువారం ముందస్తు

సంక్రాం తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో అందరిని అలరించారు. వారి ప్రతిభ ప్రేక్షకుల హృద యాలను కట్టిపడేసింది. పాఠశాల లో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. వివిధ వర్గాల్లో పోటీలు నిర్వహించగా, విజేతల సంప్రదాయమైన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు విజేతలను అభినందించి, వారి సృజనాత్మకతకు ప్రశంసలు కురిపించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో సందడి చేయగా, ఉపాధ్యాయులు పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగాలు చేశారు. భోగి మంటల చుట్టూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పండుగను ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు

చెర్రీస్ హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర -రాజంపేట: సంక్రాంతి అంటేనే అందమైన ముగ్గులు... గొబ్బెమ్మలు.. భోగి మంటలు.. గంగిరెద్దుల విన్యాసాలు.. పల్లెల్లో కనిపించే ఇలాంటి ఆహ్లాదకర వాతావరణం.. రాజంపేట పట్టణ కేంద్రంలోని తిరుపతి రోడ్డులో ఉన్నటువంటి చెర్రీస్ హై స్కూల్ లో గురువారం కరస్పాండెంట్ ప్రేమలత, చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాలలో కనువిందు చేసింది. యూని ఫాంతో కనిపించే విద్యార్థినీ, విద్యార్థులు.... లంగా ఓనోలు, చీరల్లో మెరిసిపోయారు. ఆట పాటలతో సందడి చేశారు. భోగి మంటలు, రంగవల్లులు, బొమ్మల కొలువు, గొబ్బెమ్మలతో చెర్రీస్ హై స్కూల్ సంక్రాంతి శోభను సంత రించుకుంది. హరిదాసు వేషాలు, సాంస్కృతిక నత్యాలు, అందరి నీ అలరించాయి. రైతు ఆవేదన ను చిన్నారులు హృద్యంగా వర్ణిం చారు. కరస్పాండెంట్ ప్రేమలత, చైర్మన్ వెంకటే శ్వర్ రెడ్డి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృ సాంప్ర దాయాలకు ప్రతీకలని ,పండుగ విశిష్టతను అందరూ తెలుసు కోవాల న్నారు.

ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన ఆలయాలు

విశాలాంధ్ర- గాలివీడు : శ్రీ మహా విష్ణువుకి ఎంతో ప్రీతి పాత్రమైన ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వ దినాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రముఖ దేవాలయాలను ముస్తాబు చేశారు. పెద్దూరులోని బ్రాహ్మణ వీధిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయం, గేట్ లోని శ్రీ కోదండ రామాలయాలలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాలకు రంగు రంగుల విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరింప జేశారు. శుక్రవారం వేకువ జామునే మూల విరాట్, ఉత్సవ మూర్తులకు పలు అభిషేకాలు నిర్వహించి భక్తులు దర్శన ఏర్పాట్లకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

శ్రీవారికి శంఖు చక్రాల బహుకరణ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలోని వేంకటేశ్వర స్వామి వారికి పుల్లయ్యతోటకు చెందిన బత్తిన శ్రీనివాసులు గురువారం కిలో 474గ్రాముల వెండి శంఖుచక్రాలను బహుకరించారు. ఆ మేరకు వాటిని కార్యనిర్వహణాధికారి విశ్వనాథ రెడ్డి, అర్చకులు అచ్యుత్, రమణ సమక్షంలో దాతలు అందజేశారు. శ్రీవారి వేడుకలకు ఈ వెండి శంఖుచక్రాలను ఉపయోగిస్తామని అర్చకులు తెలిపారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నా కక్షికర్త అయిన శ్రీ ఆనందాన్ క్రిష్ణ చరణ్ తండ్రి యం.పి. ఆనందన్, డోరు నెంబ. 15-161 రు కమ్మగడ్డవీధి, నియర్ సాయిబాబా టెంపుల్, మదనపల్లి టౌన్ ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్లు నా క్లయింట్ మదనపల్లిలో ఇంటిని మార్చునప్పుడు డాక్యుమెంటు నెంబరు 4327/1984 దారిపోయినది. ఇది ఎవరికైనా దొరికినచో ఈ క్రింది తెలిపిన నెంబరుకు తెలుపువలెను. తెలిపిన వారికి పారితోషికం ఇవ్వడం జరుగుతుంది. సెల్ నెం. 9966295202.

షెడ్యూలు

అన్నమయ్యజిల్లా మదనపల్లి సబ్ డి. మదనపల్లి ఏరియాకు చేరిన కమ్మపల్లె గ్రామం కమ్మగడ్డవీధిలో సర్వేనెం. 56/3 రు 57-94 చదరపు గజములు పైకి డోరు నెం. 15-162 రు ఆర్‌సిసి మోల్డింగు మిద్దెకు చెక్కుబంది వివరము: 1వ తాకు: తూర్పు : 2వ తాకు బిడువు జాగా మరియు మల్లూరు రెడ్డెమ్మ మిద్ది ఆవరణం దక్షిణం గుర్రంవాండ్ల వెంగయ్య నాయుడు రెడ్డెప్ప నాయుడు వీర్ల బిడువు జాగా ఆవరణం. పడమర: మునిసిపల్ సందు వీధి పు.మల్లూరు రెడ్డెమ్మ మిద్దె ఆవరణం.

2వ తాకు: తూర్పు నా స్వంత ఇల్లు, దక్షిణం గుర్రంవాండ్ల గంగయ్య నాయుడు రెడ్డెప్ప నాయుడు వీర్ల బిడువు జాగా. పడమర: 1వ టాకు ఇల్లు ఆవరణం. ఉత్తరం మల్లూరు రెడ్డెమ్మ ఆవరణం

ఎన్.నాగిరెడ్డి బి.ఎ., బి.ఎల్.,
అడ్వేకేట్,
చిప్పలి, మదనపల్లి- 517 325
అన్నమయ్యజిల్లా, సెల్ : 9866680096

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి ప్రజానీకానికి కడప టౌన్ లోని భారతీయ స్టేట్ బ్యాంక్ మోచంపేట శాఖ(20513) యొక్క శాఖ మేనేజర్ అయిన నేను తెలియజేయునది ఏమనగా సయ్యద్ వలీ అహ్మద్ అనువారు కడప అర్బన్ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన అక్విటెడ్ రిజిష్టర్డ్ గిఫ్ట్ డీడ్ ద్వారా పత్రంనెం. 578/2010, 133/2010, 4318/ 1996 నందు సర్వేనెం. 33/1ఎ లోని 115.64 చ.గ.లలో వున్న స్థలాన్ని మా బ్యాంకు నందు పత్రంనెం.1012/2010గా తనఖా వుంచడమైనది. సదరు పత్రములు మా శాఖ నందు దారపోయినది. సదరు విషయమై కడప-1టౌన్ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు నెం.MLDO12400481232 గా తేది:20.12.2024న కంప్లయింట్ ఇవ్వడమైనది. కానీ ఎంత వెతికిననూ దొరకలేదు. కావున ఎవరైనా దస్తావేజులు దొరికిన యెడల సంబంధిత వ్యక్తి అందజేయగలరు.

ఇట్లు...
బ్రాంచ్‌మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
మోచంపేట శాఖ, కడప జిల్లా

బహిరంగ ప్రకటన

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (BPCL) వారు సర్వే నంబర్ : 488/2A2 మరియు 488/2B2 తొండూరు గ్రామం, తొండూరు మండలం, వైయస్సార్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ 1750 చదరపు మీటర్ల విస్తీర్ణం ఉత్తరం : బి నాగమ్మ భూమి దక్షిణం : పద్మనాభరెడ్డి భూమి తూర్పు : బండ్ల రస్తా పడమర : జమ్మలమడుగు నుండి పులివెందుల రోడ్డు చెందిన భూమి హద్దులుగా గల స్థలంలో రిటైల్ ఔట్ లెట్ నెలకొల్పుటకు ప్రతిపాదిస్తున్నాడని తెలియజేయడమైనది. ఇందు నిమిత్తం అంకిరెడ్డి అంజని , భర్త: అంకిరెడ్డి హరినాథరెడ్డి పులివెందుల పోస్టు మరియు మండలం వైఎస్సార్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండి సదరు భూమి లీజుకు తీసుకోబడుచున్నది. సదరు ఆస్తిపై ఏ విధంగానైనా, ఏమైనా హక్కు లేదా క్లెయిమ్ కలిగిన ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ (వ్యవస్థీకృత లేదా వ్యవస్థీకృతం కానీ) నేటి నుండి 7 రోజులు గా తమ క్లైమ్ కు మద్దతుగా సంబంధిత చిరునామాలో దిగువ సంతకు దారుడువారికి తెలియజేయవలెను.

సంప్రదించుట కొరకు :
టెరిటరీ మేనేజర్ (రిటైల్) నెల్లూరు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్
26-3-171/1 బీవీ నగర్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు సిటీ,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 524004

ఆదినిమ్మాయపల్లె డ్యాంను పర్యవేక్షించిన ప్రాజెక్టు చైర్మన్

విశాలాంధ్ర -చెన్నూరు : ఆదినిమ్మాయపల్లె ప్రాజెక్టును తనిఖీలో భాగంగా గురువారం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ రామలింగా రెడ్డి పరిశీలించారు. కేసీకెనాల్ డీసీ ప్రెసిడెంట్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆదినిమ్మాయపల్లె డ్యాంను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కర్నూలు నుండి ప్రాజెక్టు ఎంత మేర ఉంది, ఎలా ఉంది అని చూసుకుం టూ వస్తూ అందులో భాగంగానే గురువారం ఇక్కడ పరిశీలించడం జరిగిం దన్నారు. అలాగే గతంలో కూడా రైతులకు కేసీకెనాల్‌కు సంబంధించి అందుబాటు లో నేతలు ఉంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చెన్నూరు నీటి సంఘం ప్రెసిడెంట్ బోదిన శ్రీనివాసు లు, ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గురివిరెడ్డి, కేసీకెనాల్ డీఈ పుల్లయ్య, ఏఈ గంగిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

భక్తుల మృతి తీవ్ర విచారకరం.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైకుంఠ ఏకాదశి టోకెన్లు జారీ లోభక్తుల మృతి తీవ్ర విచారకరం అని మాజీ టీటీడీ సభ్యులు మాసీమ బాబు, యానాదయ్య పేర్కొన్నారు. 6 మంది మృతి, వందల మంది గాయాలు పాలవ్వడం బాధాకరం అన్నారు. తిరుమల చరిత్రలో ఇంతటి అపచారం ఎప్పుడు జరగలేదని అన్నారు. పాలక మండలి చేతగాని నిర్ణయాల వల్లే ఈ దారుణం జరిగిందని అన్నారు. మృతి చెందిన వారికి 1 కోటి రూపాయలు, గాయపడిన వారికి 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం వైసీపీ కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు.వేలాది మందిని బాధ్యతా రహితంగా అధికారులు ఒక్కసారిగా క్యూ లైన్ లోకి వదలడం ఏంటి? అని ప్రశ్నించారు.తిరుమల చరిత్రలో ఇంతటి అపచారం ఎప్పుడు జరగలేదు అన్నారు. దీనికి కారణమైన టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి బాధ్యత వహించాలి అన్నారు. సామాన్య భక్తులకు అందాల్సిన దర్శనం, ఏర్పాట్లపై పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.గతంలో గోదావరి పుష్కరాలలో చంద్రబాబు షూట్ పేరుతో అనేక మంది మృతికి కారణం అయ్యాడు అన్నారు.టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ఆ స్థానానికి అనర్హుడు అని అన్నారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాల్సిందే

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల మండలం కాంగ్రెస్ ఇంచార్జ్, పిసిసి సభ్యులు డాక్టర్ అన్వర్ ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గురువారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కు రాసిన లేఖను అంబేద్కర్ పాదాల వద్దఉంచి నిరసన తెలుపుతూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేసే వరకు పోరాటం ఆగదు అన్నారు. ఈ కార్యక్రమంలో ముజాహిద్, ఫయాజ్, రామ్మూర్తి, శ్రీను, భాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాల నందు గురువారం ఘనంగా నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు మామిడి ఆకులు, అరటి పిలకలతో పాఠశాలను అందంగా ముస్తాబు చేశారు. పాఠశాల యజమాన్యం విద్యార్థులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి మంటలను వేశారు. చిన్నపిల్లలకు భోగిపండ్లను సాంప్రదాయబద్ధంగా తలపై పోసిన కార్యక్రమం విశేష ముగా ఆకట్టుకుంది. కోడిపందాలు, హరిదాసు కీర్తనలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి విశిష్టత, గొప్పతనం తెలియజేసేందుకు ముందస్తు సంక్రాంతి సంబరాలను పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు.

సంప్రదాయబద్ధంగా గొబ్బెమ్మల ఉత్సవం: పాఠశాలలో నిర్వహించిన మొత్తం కార్యక్రమానికి గొబ్బెమ్మల ఉత్సవము ప్రధాన ఆకర్షణగా నిలచింది. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పసుపు కుంకుమ తంగేడు పూలు గురువింద గింజలు తెల్లబట్ట ఇతరపుష్పాలతో అందంగా తయారుచేసిన గొబ్బెమ్మను జల్లెడలో ఉంచారు. అందంగాలంకరించిన ముగ్గు మధ్యలో గొబ్బెమ్మలను ఉంచి, విద్యార్థులు ఆడి పాడారు. చివరగా గొబ్బెమ్మ నిమజ్జన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య, సురేష్, పద్మ, రాజా, శివ నాయక్ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు 'సంక్రాంతి వేడుకలు'

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్: స్థానిక అక్కాయపల్లె సాయిబాబా పాఠశాల యందు గురువారం ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ "యం.వి. రామచంద్రారెడ్డి" ముఖ్య అతిథిగా పాల్గొని పెద్ద పండుగల ఆవశ్యకతను తెలియజేస్తూ, సంక్రాంతి రోజు గంగిరెద్దుల, హరిదాసుల సందడి, భోగిపళ్ళ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే పల్లె ప్రజలు ఆనందోత్సావాలతో 3 రోజుల పాటు జరుపుకొనే తెలుగు పండుగ సంక్రాంతి అని, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం 46వ డివిజన్ కార్పోరేటర్ 'యం.వి. శ్రీదేవి' మాట్లాడుతూ, ఈ సంక్రాంతికి రైతులు తాము కష్టపడి పండించిన పంటలను ఇంటికి తెచ్చి, ఆ కష్టాన్నంతా మరచి పండుగను చాలా సంతోషముగా జరుపు కొంటారని, రైతన్నలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇక్కడికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయిబాబా విద్యాసంస్థల వైస్ చైర్మన్ 'యం.వి. సాయిసుధీర్ కుమార్ రెడ్డి' మాట్లాడుతూ సాయిబాబా పాఠశాల యందు గత ఎన్నో సంవత్సరాల నుంచి కూడా మన గొప్ప పండుగల సాంప్రదాయ వేడుకలను మీకు తెలియజేస్తూ మన సాయిబాబా పాఠశాల యందు జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల్ విద్యాపీట్‌లో : నగరంలోని గురుకుల్ విద్యాపీట్

స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు అట్టహా సంగా జరిగాయని గురుకుల్ విద్యాపీట్ స్కూల్ చైర్మన్ ఏ. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎ .వీరకుమారి, ఏ వి ఆర్ స్కూల్ సీ ఈ ఓ ఏ.ఎల్. వివేకానంద, పాఠశాల ప్రిన్సిపల్ ముని చంద్ర, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ, క్యాంపస్ ఇంచార్జ్ బాబా ఫక్రుద్దీన్. విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రీజెన్సీ నలందలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలోని నూనె వారి పల్లి రోడ్డు లో ఉన్నటువంటి రీజెన్సీ నలంద పాఠశా లలో చైర్మన్ జీఎన్ నాయుడు ఆదేశాల మేరకు సీఈఓ విజయ్ చందు ఆధ్వర్యంలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి అంటేనే అందమైన ముగ్గులు... గొబ్బెమ్మ లు.. భోగి మంటలు.. గంగిరెద్దుల విన్యా సాలు. పల్లెల్లో కనిపించే ఇలాంటి ఆహ్లాద కర వాతావరణంలో రీజెన్సీ నలంద పాఠశాలలో జరిగిన సంబరాలు కనువిందు చేశాయి. సీఈఓ విజయ్ చందు మాట్లాడుతూ పండుగలు మనం సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని, పండుగ విశిష్టతను అందరూ తెలుసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పీవీ సుబ్బయ్య, ప్రిన్సిపల్ సుబ్బరాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బకాయిలను వెంటనే చెల్లించాలి : ఎస్టీయు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : సీపీ ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మంజూరు అయిన డీఏ ఆరియర్స్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెం టనే చెల్లించాలని రాష్ట్ర ఎస్టీయు కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం డిమాండ్ చేశా రు. ఆయన మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యో గులకు రాష్ట్ర ప్రభుత్వం 2018 జులై నుంచి 2019జనవరి డీఏకు సంబంధిం చిన ఉత్తర్వులు ఇచ్చి 2డీఏలను 6విడతలు గా 2021లో బిల్లు చేసుకోవాలి అని షెడ్యూల్ ఇచ్చిన రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది నిధులు జమకాక తీవ్ర ఆర్థిక మనో వేదన గురి అవుతున్నారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్రాంతి పండుగకైన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కేసీ కెనాల్ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - మైదుకూరు : కేసీ కెనాల్ ముఖ్యమైన రాజోలు ఆనకట్ట ఎత్తును పెంచేందుకు కేసీ కెనాల్ ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేస్తానని ఆ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి పేర్కొన్నారు. కేసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తాం అన్నారు. మైదుకూరు కేసీ కెనాల్ బంగ్లా వద్ద జరిగిన సమావేశంలో కేసీ కెనాల్ ఆయకట్టు కింద రైతులకు మార్చి నెలాఖరు వరకు ఆరుతడి పంటలకు నీరు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ద్వార్షల గురువిరెడ్డి మాట్లాడుతూ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రాజోలు ఆనకట్ట ఎత్తు పెంచాలని శాసనసభలో సైతం ప్రభుత్వాన్ని అడిగారన్నారు. అదేవిధంగా కేసీ కెనాల్ అభివృద్ధికి పుట్టా సుధాకర్ యాదవ్ వరదరాజుల రెడ్డి కడప జిల్లా ఎమ్మెల్యేలు సంకల్ప దీక్షతో ఉన్నారన్నారు. కడప జిల్లాలో లస్కర్ల సమస్యను కర్నూలు జిల్లాలో ఉన్న లస్కర్లతో పూర్తి చేస్తామన్నారు. కేసీ కెనాల్ బంగ్లాలను ఆధునికరిస్తామన్నారు. కేసీ కెనాల్ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులను తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. డీసీలు రాంపుల్లారెడ్డి రెడ్యం రవీంద్రారెడ్డి వెంకటసుబ్బారెడ్డి కేసి కెనాల్ డిఈ పుల్లయ్య పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

మదనపల్లి పురపాలక సంఘం

ఈ ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

ఆర్‌ఓసి నెం. 1349/ఇ1/15ఎఫ్‌సి/2024 **తేది: 09.01.2025**

మదనపల్లి పురపాలక సంఘం నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	నిధులు	టెండరు ఐడిలు	పనుల సంఖ్య	పని అంచనాలు మొత్తం
01.	పురపాలక సాధారణ నిధులు	779305&779468 (రెండవకాల్) 779457&779477 (మొదటి కాల్)	4	రూ.27.59లక్షలు
02.	15వ ఆర్థిక సంఘం నిధులు	779270&779283, 779290, 779294, 779297&779300	6	రూ.42.70లక్షలు

పైపనులకు సంబంధించిన పూర్తి వివరములు కొరకు వారి eprocurement market place నందు చూడవలెను. మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదటి తేది: 10.01.2025 ఉ॥11.00
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 27.01.2025 ఉ॥11.00
బిడ్ డాక్యుమెంట్ స్వీకరించుటకు చివరి తేది : 27.01.2025 ఉ॥11.15

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ నిరాకరించుటకు కమిషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/-కమిషనర్, మదనపల్లి పురపాలక సంఘం

పరికరాలు పాడయ్యాయా..ఓ ఫోన్ కొట్టండి !

మెప్మా వినూత్న సేవలు- ప్రత్యేక యాప్ ద్వారా..- మెకానిక్‌ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ఏసీ పోయిందా..అయితే సంబంధిత కంపెనీ వారితో మాట్లాడి.. బతిమాలు కోవాల్సిందే..లేకుంటే ప్రైవేటు మెకానిక్‌ను పిలవాలి.. టీవీలు పాడైనా..గ్రీజర్లు మొరాయించినా అవే ఇబ్బం దులు..విద్యుత్ సమస్య వస్తే ఇక చెప్పనవసరం లేదు.. ఎలక్ట్రీషియనే దొరకడు.. ఇన్వర్టర్లు దెబ్బతింటే మరమ్మత్తుల కు నెలల తరబడి ఎదురుచూడడమే..ఈ అవస్థలన్నింటినీ తాము దూరం చేస్తామంటోంది మెప్మా..అదెలా..ఏం చేస్తారు..ఎలాంటి సేవలు అందిస్తారో తెలుసుకుందాం రండి..

విశాలాంధ్ర-యర్రగుంట్ల

ప్రస్తుతం ఇళ్లలో యంత్ర పరికరాల వినియోగం పెరిగింది. దీంతో మరమ్మత్తులకు మెకానిక్‌లు పెద్ద ఎత్తున అవసరమవుతున్నారు. ప్రస్తుతం వారు అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ తెలిసినవారు ఉన్నా..ఎలా చేస్తారనే సందేహం వ్యక్తమవుతుంటుంది. మరో వైపు ధర చెబితే గుండెగుభేల్ మనాల్సిందే. ఈ సమస్యలకు ఇక అడ్డుకట్ట పడనుంది. ఢిల్లీ, బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై తదితర మహానగరాల్లో అందుబాటులో ఉన్న సర్వీస్ ప్రొవైడర్స్ (మెకానిక్‌లు) సేవలను మెప్మా (మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పోవర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్) ప్రారంభించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన మై హెూమ్ ట్రయాంగిల్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఏసీలు, ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మెషీన్లు, గ్రీజర్లు, నీటి శుద్ధి కేంద్రాలను బాగుచేసే వారు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, వడ్రంగులు, టీవీ మెకానిక్‌లు తదితరులు అందుబాటులో ఉండనున్నారు. వినియోగదారుడు యంత్రం లేదా పరికరానికి సంబంధించిన సమస్యను, ఇంటి చిరునామాను యాప్‌లో నమోదు చేయాలి. దాని ఆధారంగా నేరుగా ఇంటికే వస్తారు. వీరే కాకుండా బ్యూటీషియన్లను సైతం సిద్ధం చేయనున్నారు.

ప్రత్యేక యాప్ ద్వారా: వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఈ ప్రక్రియకు సంబంధించి అధికారులు ఇప్పటికే ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. అన్ని రకాల యంత్రాలు, పరికరాలకు మరమ్మత్తులు చేసే వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. వివరాలు నమోదయ్యాక శిక్షణ ఇస్తారు. ప్రతి సేవకూ కొంత మొత్తంతో రుసుము నిర్దేశిస్తారు. వినియోగదారులు యాప్‌ను సంప్రదిస్తే అవసరమైన సేవలు పొందవచ్చు.

50 మంది దరఖాస్తులు - కమీషనర్ శేషఫణి: ఎర్రగుంట్ల పురపాలికలో దరఖాస్తుల నమోదుకు ఆహ్వానించగా 50 మంది వివరాలు నమోదు చేసుకున్నట్లు ఎర్రగుంట్ల నగర పంచాయతీ కమీషనర్ శేషఫణి పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వీరికి శిక్షణ ఉంటుందన్నారు. చరవాణి నెంబర్లు, మరమ్మత్తుల అంశం, చిరునామా వివరాలను యాప్‌లో పొందుపరుస్తామని సంబంధిత గుర్తింపు కార్డులు సైతం వీరికి ఇవ్వడం జరుగుతుందని కమీషనర్ శేషఫణి వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఓ మేరకు ఆర్థిక ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు.

... సమన్వయంతో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) పర్యవేక్షణ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా ఎంపీల్యాడ్ కింద అవసరమైన పనులకు సంబంధించి కేంద్రానికి ప్రతిపాదిం చడం జరిగింది. మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు కూడా కేంద్ర క్యాబినెట్లో చేర్చడం జరిగింది. కూ కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలకు సంబంధించి అదనపు నిధులు అవసరమైతే కలెక్టర్ ద్వారా ప్రతిపాదిస్తే నిధుల విడుదలకు కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సభ్యులు సమావేశంలో లేవనెత్తిన అంశాలన్నిటిని నోట్ చేసుకోవడం జరిగింది. తంబళ్లపల్లిలో పోస్టుమార్టం, పీలేరులో 52 పడకల ఆసుపత్రిలో వైద్యులు అందుబాటు, ట్రామాకేర్ సౌకర్యం, శానిటేషన్ వర్కర్లు, 15 ఆర్థిక సంఘం నిధులకు పంచాయతీ కార్యదర్శుల సహకారం, జడ్పి నుంచి అనుమతులు ఇచ్చిన పనులను అమలు చేయడం గాని, సచివా లయంలో వెండర్స్ ద్వారా బిల్లులు అప్లోడ్ చేయడం, నందలూరు పిహెచ్సిలో మహిళా వైద్యురాలు ఏర్పాటు, రాయచోటి వేంపల్లి రోడ్డు, రాజంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి, బి కొత్తకోటలో పోస్టుమార్టం ఏర్పాటుకు ఏపీఎంఎస్ఐడిసి నుంచి నిధులు విడుదల, అలాగే పిహెచ్సిలో సమావేశ హాలు, రామసముద్రం మండలంలో ఆపరేషన్ కేంద్రం ఏర్పాటు తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. సమావేశంలో చర్చించిన ప్రతి అంశానికి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ఉపయోగ పడే పనులను ఎంపీ నిధుల కింద ప్రతిపాదించినప్పుడు అవసరమైన అనుమతులను సత్వరం పొందేలా అధికారులు కృషి చేయాలన్నారు. తంబళ్లపల్లి శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ గృహ నిర్మాణానికి సంబంధించి 90 ప్యాకేజీస్ నిధులు మధ్యలో దళారులు తీసుకోకుండా లబ్ధిదారుకు బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ మండలాలు, గ్రామాల్లో పంచాయతీ మున్సిపల్ మండల తీర్మానం మేరకు పనులు చేపట్టాలని కోరారు. చిత్తూరు జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామ సభల్లో ప్రతిపాదించిన సీసీ రోడ్లు, కాలువ నిర్మాణాలకు సంబంధించి ఎక్కడెక్కడ పనులు చేపట్టిన వివరాలను ప్రజాప్రతినిధులకు అందించాలని కోరారు.

... ప్రభుత్వం సీరియస్

(మొదటి పేజీ తరువాయి) ఉన్న నేలను చదును చేయడంతో పాటు ఆయా ప్రాం తాల్లో తాత్కాలికంగా మట్టి రోడ్లు ఏర్పాటు చేయాలని తలంచి ఆ మేరకు ఉపాధి హామీ నిధుల వినియోగానికి అనుమతులిచ్చారు. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ, ఉపాధి పథకం అధికారులు, సిబ్బంది మొక్కుబడిగా పర్యవేక్షించారన్న ఆరోపణలు అప్పట్లో వినిపించాయి. ప్రస్తుతం జగనన్న కాలనీల్లోని వీధులు చాలా చోట్ల ముళ్లపొదలు, కంప చెట్లతో దర్శనమిస్తున్నాయి. తేలికపాటి వర్షాలకే కాలనీలు చెరువులను తలపిస్తు న్నాయి. ఈ కారణంగా క్షేత్రస్థాయి పరిశీలన లు జరిపి వాస్తవ నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలు చేయాల్సిన ప్రదేశాల ను మండలాల వారీగా రూపొందించిన జాబితాను అధికారులకు అందజేశారు. తనిఖీ బృందంలో డీఆ రామమోహన్‌రెడ్డితో పాటు ఇద్దరు సామాజిక తనిఖీ విభాగం డీఆర్‌సీలు, డిప్యూటీ తాహసీల్దార్ గృహ నిర్మాణశాఖ ఏఈ సభ్యులుగా ఉంటారు.

బైకులు ఢీ.. ఒకరు మృతి

విశాలాంధ్ర-నందలూరు : కడప చెన్నై ప్రధాన రహదారిలోని నందలూరు కన్యక చెరువు కట్టపై గురువారం సాయంత్రం రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సోమేశుల హరికృష్ణ (28) తన మోటారు బైకు పై కడప వైపు వెళుతుండగా మంటపంపల్లె సమీపంలోని కోనరాజు పల్లె గ్రామానికి చెందిన ఈర్ల వేణుగోపాల్, ఈర్ల రాజశేఖర్ లు నందలూరు వైపు వస్తుండగా రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ప్రమాద స్థలిలోనే సోమేశుల హరికృష్ణ మృతి చెందాడు. మృతుడు ఇటీవలే కువైట్ నుండి వచ్చినట్టు సమాచారం. కుమారుడు మృతి చెందడంతో వారి తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగిపోయారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసు పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వ స్కూల్స్ లో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి ప్రభుత్వానికి, స్కూల్స్ కు,ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ పేర్కొన్నారు. గురువారం ఓబులవారిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ శ్రీహరి అధ్యక్షతన జరిగిన 10 తరగతి విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ మరియు మోటివేషన్ క్లాసులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని పి గంగాదేవి కి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 5000 రూపాయలు అందజేశారు.10 వ తరగతి లో చదువుతున్న విద్యార్థులలో నైతిక విలువల గురించి బాగా అవగాహన చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు మొదటి,రెండవ,మూడవ స్థానాలను సాధించిన రెడ్డెయ్య,హరి,జ్యోత్స్న లకు 500, 300 ,200 చొప్పున నగదు నగదుతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. .ఈ కార్యక్రమం లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ చంద్ర మోహన్ రాజు,టి వెంకటరమణయ్య యాదవ్,డైరెక్టర్లు శ్రీనివాసులు,పి నారాయణ, పాల్గొన్నారు.

..కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే

(మొదటి పేజీ తరువాయి) వారు కోరుకున్నారు. యూనివర్సిటీని ప్రపంచంలోనే మేటి సంస్థగా మార్చాలని వారు అభిప్రాయపడ్డారు.కళాశాల పూర్వపు విద్యార్థి, తెలుగు సినీ హీరో కిరణ్ అబ్బవరం ప్రసంగిస్తూ విద్యార్థిగా కళాశాలతో తనకు ఉన్న అనుభవాలను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం తను చదివిన కళాశాల ఈరోజు విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ లోపల దాగి ఉన్న నైపుణ్యాలను మెరుగుపరుచుకొని తమకిష్టమైన రంగాలలో ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించాలని అభిప్రాయపడ్డారు. కళాశాల రజతోత్స వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతతో కళాశాల యాజమాన్యం గవర్నర్ బండారు దత్తాత్రేయని, పద్మశ్రీ బ్రహ్మానందంని మరియు సినీ హీరో కిరణ్ అబ్బవరంని అన్నమాచార్య పురస్కారంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభ్యున్నతికి చాలా సంవత్సరాలుగా తమ అత్యుత్తమ సేవలను అందించిన అధ్యాపక బృందమైన అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లిఖార్జునరావు, ఆర్ అండ్ డీ డీన్ డాక్టర్ ఎన్ శివరామి రెడ్డి, ఈఈఈ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం పద్మలలిత, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ ఎం సుబ్బారావు, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టీఎన్ రంగనాథం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. రామసుబ్బారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఎన్ సుబ్బారెడ్డిలను లాంగ్ సర్వీస్ అవార్డ్స్ తో మరియు అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వైస్ ఛైర్మన్ శ్రీ ఎల్లారెడ్డి, ఏఐటిఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, అన్నమాచార్య యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్, అడ్మిషన్స్ డాక్టర్ ఎన్ జయరామి రెడ్డి, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ ఎం. సుబ్బారావు, అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లిఖార్జున రావు లను స్పెషల్ అవార్డ్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ సి రామచంద్ర రెడ్డి, అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ వైస్ ఛైర్మన్ శ్రీ. చెప్పా ఎల్లారెడ్డి, ప్రో ఛాన్సలర్ అభిషేక్ రెడ్డి, ఎ.ఐ.టి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి.నారాయణ, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా దేవి, డీన్లు, హెచ్వోడీలు మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రజతోత్స వేడుకలకు కన్వీనర్ గా డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ బి జయరాం రెడ్డి వ్యవహరించారు. మరియు వేడుకల సాంస్కృతిక కార్యక్రమాలను డాక్టర్ ఎం సుబ్బారావు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ పర్యవేక్షణలో నిర్వహించారు.

కేసు నమోదు

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలానికి చెందిన నూరుల్లా అనే వ్యక్తి పై సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేశా దని గురువారం నూరుల్లా ఫిర్యాదు మేరకు కలకడ కు చెందిన మహారాజ్ పైకేసు నమో దు చేసినట్లు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

నేడు జాతర వేలం పాట

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత దేవస్థానం నందు ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు జరగబోవు గంగమ్మ జాతరకు సంబంధించి తలనీలాలు, కొబ్బరికాయలు, టోల్గేట్లు, ప్రతి ఆదివారం ఏడాది పాటు ఆలయం ముందు కొబ్బరికాయలు, పూలదండలకు సంబంధించిన వేలంపాటను భక్తులు, గ్రామ స్తుల సమక్షంలో నేడు బహిరంగ వేలం పాటను నిర్వహించనున్నట్లు ఆలయ అధికా రులు కరపత్రాల ద్వారా తెలిపారు. వేలం పాటలో పాల్గొన్న దలుచుకున్న వారు నేడు ఉదయం 10 గంటలలోపు గంగమ్మ దేవత ఆలయ ప్రాంగణంలో చేరుకోవాలన్నారు.

గవర్నర్‌కు స్వాగతం పలికిన ఛైర్మన్ ముక్కా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : హర్యానా రాష్ట్ర గవర్నర్ దత్తాత్రేయ రాజంపేట పర్యటనలో భాగంగా గురువారం కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి విలువైన వెంకటేశ్వరస్వామి ప్రతిమ అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. కూటమి ఐక్యతపై సుధీర్ఘంగా చర్చించారు. కూటమి నాయకులు బత్తిన వేణు గోపాల్ రెడ్డి,కట్టా బాలాజీ,సాయి లోకేష్,గడ్డం చంగల్ రాజు,తోట శ్రీనివాసులు తదితరులు గవర్నర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లె: వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనానికి రావడం ఆనవాయితీగా జరుగుతుంది. ఆలయంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలీసులు, ఆలయ అధికారులు, మున్సిపల్ పారిశుద్ధ్య సూపర్వైజర్‌తో కలసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పరిశీలించారు. వైకుంఠ ఏకాదశికి భక్తులు వస్తున్న నేపథ్యంలో ఆలయంలో పోలీస్ బందోబస్తు, బారికెట్ల ఏర్పాటు, అన్న ప్రసాదాల పంపిణీపై ఆరా తీశారు. బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది భక్తులు మృతి చెందడంతో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వం వైకుంఠ ఏకాదశి సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. మదనపల్లి నియోజకవర్గం ప్రజలకు ముందస్తుగా వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ, ఆలయ అర్చకులు గోవర్ధన్, ఎండోమెంట్ సిబ్బంది రాజశేఖర్, అంకయ్య, సాయిచిత్ర భాస్కర్, షంషీర్,రఘుపతి నాయుడు, జెసిబి వేణు, శ్రీరామ వినోద్, నాగమణి, నాయి బ్రాహ్మణ సంఘం మంజునాథ్, సురేందర్ రెడ్డి, గురుమూర్తి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మదనపల్లె యువకుడు

క్రీడాకారునికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ సేతు

విశాలాంధ్ర-మదనపల్లె : జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మదనపల్లె కు చెందిన యూసఫ్ ఎంపికయ్యాడు. జనవరి 17 నుండి 19 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని పూరిలో జరిగే జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తాడు. క్రీడల పట్ల మక్కువ కలిగిన విజయభారతి విధ్యాసంస్థల అధినేత డా"ఎన్ సేతు యూసఫ్ ను ఆర్థికం గా ఆదుకుంటూ గురువారం విజయభారతి పాఠశాలలో క్రీడాకారుడు యూసఫ్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. జాతీయ స్థాయి పోటీలలో రాణించి భారత జట్టు కు ఆడాలని యూసఫ్‌కు శుభాశీస్సులు అందజేశారు.

కేశాలు దానం చేసిన 4వ తరగతి చిన్నారి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్స్, సానిటరి ప్యాడ్ బ్యాంక్స్,బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతో పాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమంలో భాగంగా మదనపల్లికు చెందిన రామంజూలు, సునీత దంపతుల కుమార్తె ధనశ్రీ హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచింది.కేశాలు దానం చేసిన ధనశ్రీ తల్లిదండ్రులు చిన్నప్రాయం నుండే పిల్లలకు సేవా భావం కలిగించాలని,తమ కుమార్తె దాతృత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్,హర్షస్టూడియో 11 ఖాజా పాల్గొన్నారు.

ఉద్దేశ పూర్వకంగానే ఆరోపణలు -ఈఓ వెల్లడి

విశాలాంధ్ర- పీలేరు: తనపై వస్తున్న ఆరోపణలన్ని అవాస్తామని, ఉద్దేశ పూర్వక%శీ%గానే చేస్తున్నారని పీలేరు పంచాయతీ ఈఓ..వై. గురుమోహన్ అన్నారు. ఈ సందర్భంగా అయన విశాలాంధ్రతో మాటలాడుతూ ప్రభుత్వ విధుల్లో తాము నిబందనలు పాటిస్తామని, అలాగే తమ కార్యాలయంలో సిబ్బందిని కూడా విధుల పట్ల అలసత్వం వహించారదని తెలపామని అన్నారు.తోటి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయలేదని,కంప్యూటర్ ఆపరేటర్ పై కులం పేరుతో దుసించలేదని, అసభ్య పదజాలలు ఎక్కడ కూడా చేయలేదని, తనపై ఆరోపణలు చేసేవారు వాస్తవాలు తెలుసుకొని నిరూపించాలని, పంచాయతీ కార్యాలయంలో సీసీ.పూటేజ్ కూడా ఉందని అన్నారు. వీటి ప్రకారంగా ఉన్నత అధికారులకు వాస్తవాలు కూడా తెలుస్తాయని అయన పేర్కొన్నారు.నిజాయితీగా పని చేసే ఉద్యోగి పై లేని పోనీ ఆరోపణలు చేయడం తగదని తెలిపారు.

బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌లో వృద్ధుని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ లో గత రెండు రోజుల క్రితం సాగర్ లో వృద్ధ నీటిలో తెల్లాడుతుండడంతో మేకలు కాపరులు స్థానిక ఎస్సై కు సమాచారం ఇవ్వడంతో హుటాగొట్టిన ఎక్కడ చేరుకొని మృతదేహాన్ని బయటకి తీయడంతో అప్పటికైనా మృతి చెందినట్లుగా వయస్సు 70 సంవత్సరాలు ఉంటాయని ఆయన ఒంటిపైన తెల్లచొక్కా తెల్ల పంచ ధరించాలన్నారు ఆయన ఆధార్ కార్డు రేషన్ కార్డులో రామి రెడ్డి తండ్రి నారాయణరెడ్డి, అంకిరెడ్డి పల్లె,వెల్లార్తి గ్రామం , వీరప్ప నాయన పల్లి మండలం కడప జిల్లా ఆధార్ కార్డు రేషన్ కార్డు ఉన్నాయని,బ్రహ్మంగారి మఠం ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. బ్రహ్మంగారి దర్శనానికి వచ్చి బ్రహ్మ సాగర్ కు స్నానానికి వెళ్లి ప్రమోదవ శాతంతో మృతి చెందాడు లేకపోతే ఆయనే పడ్డాడు అనేది విచారిస్తున్నామన్నారు.

ఏపీఎండిసి యాజమాన్యం 60 లక్షల మెట్రిక్ టన్నుల అవినీతి టెండర్‌ను రద్దు చేయాలి : ఏఐటియుసి డిమాండ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండిసి యాజమాన్యం తక్షణం 60 లక్షల మెట్రిక్ టన్నుల అవినీతి టెండర్‌ను రద్దు చేయాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏఐటీయుసీతో కలిసివచ్చే కార్మిక సంఘాలన్నింటినీ కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి,జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి ఎం గంగాధర్ ఏపీఎండిసి యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఏపీఎండిసి కార్యాలయం ఎదుట గురువారం ఏడవ రోజు కార్మికులు చేస్తున్న ఉద్యమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల నుండి కార్మికులు బెరైటీస్ ఖనిజాన్ని వెలికి తీసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు.దీంతో సంస్థకు కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుందన్నారు.ఈ మధ్యకాలంలో ఏపీఎండిసి యాజమాన్యం తీసుకుంటున్న ఒప్పందాల వలన ఖనిజాభివృద్ధి సంస్థకు వందల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుందన్నారు.సి అండ్ డి ఖనిజం ప్రస్తుతం టన్నుకు 1680 రూపాయలు రేటు ఉంటే ఏపీఎండిసి యాజమాన్యం బయ్యర్లతో అవినీతి ఒప్పందం చేసుకొని టెండర్లలో సి అండ్ డి ఖనిజం రేటు 1188 రూపాయలకు తగ్గించడం దారుణం అన్నారు.టన్ను మీద 492 రూపాయలు సంస్థకు నష్టం వస్తుందన్నారు.అవినీతి టెండర్ల ప్రకారం ఎపిఎండిసి సంస్థకు 500 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుందన్నారు.ఈ టెండర్ చరిత్రలోనే లేదన్నారు.ఇదే మొదటిసారి అన్నారు.ఇటువంటి టెండర్ల వలన సంస్థను నమ్ముకుని పనిచేస్తున్న కార్మికుల జీవితాలు రోడ్డున పడతాయన్నారు. చిన్న చిన్న పరిశ్రమలు మూతపడి వేలాదిమంది కార్మికులు వీదుల పాలౌతారన్నారు. తక్షణం అవినీతి టెండర్ ను రద్దు చేసి సంవత్సరం సంవత్సరం టెండర్ పిలిచే పద్ధతినే అమలు చేస్తే ఎపిఎండిసి సంస్థకు కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. ఎఐటియుసి అన్నమయ్య జిల్లా సమితి అద్వర్యంలో కలసి వచ్చే కార్మికులను, కార్మిక సంఘాలను ఏకంచేసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ఉద్యమంలో కార్మికులు,కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

విశాలాంధ్ర- సిద్ధవటం : కడప చెన్నై జాతీయ రహదారి, శ్రీ ఉమా మహేశ్వర నీలకంఠేశ్వర ఆలయంలో ప్రేమ జంట వివాహం చేసుకొని పోలీసులను ఆశ్రయించారు. మండలంలోని లింగంపల్లి, కడ పాయపల్లె గ్రామానికి చెందిన మనోహర్(26), కళాశ్రీ (24) గత మూడు సంవత్సరగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు మనోహర్ కడప ఎయిర్పోర్ట్‌లో డ్రైవరు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు, కళాశ్రీ, కడప వివేకానంద కళాశాలలో డిగ్రీ చదువుతూ ఒకరికొకరు పరిచయం కావడంతో గత మూడు సంవత్సరాలుగా ఒకరినొకరు ప్రేమించుకుని ప్రేమలో పడ్డారు. కుటుంబ సభ్యులు వీరి వివాహానికి అంగీకరించకపోవడంతో గురువారం ఉదయం 11 గంటలకు ఉమా మహేశ్వర నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో వివాహం చేసుకొని పోలీసులను ఆశ్రయించారు. ఏఎస్ఐ, సుబ్బరామచంద్ర మాట్లాడుతూ ప్రేమ వివాహం చేసుకున్న, ఇరువురు వివాహానికి మేజర్లు అని ఇరువురి తల్లిదండ్రులను పోలీసు స్టేషనుకు పిలిపించి విచారించగా మనోహర్ కుటుంబ సభ్యులు అంగీకరించి వారి స్వగృహానికి తీసుకెల్లారని కళాశ్రీ, కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడంతో వారి దగ్గర రాతపూర్వకమైన స్టేట్మెంట్ తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

మైనారిటీ యువతి యువకులకు శిక్షణ ఉపాధి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్: మైనారిటీ, యువతి యువకులకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మైనారిటీలను సీడ్‌అప్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తావుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ సమస్యతో, పేదరికం తో ఉన్న కారణముగా మైనారిటీ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశలు కల్పించి వారి కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందే విదంగా చేయాలని ప్రభుత్వం ఉందన్నారు. మైనారిటీ యువతీ యువకులు సీడప్ ద్వారా దరఖాస్తు చేసుకొని రాష్ట్రంలోని ఆయా జిల్లాలోని ఈడి మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయానికి దరఖాస్తూ పంపాలని వారి శిక్షణ పూర్తి అయిన తరువాత, అర్హత కల్గిన వారికి బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగ అవకాశం ఉంటుందన్నారు. నూరబాష్ దూదేకుల ముస్లిమ్స్ కార్పొరేషన్ ద్వారా దూదేకుల యువతీ యువకులు దరఖాస్తు చేసుకొని అభివృద్ధి కావాలని, మిగితా సమాచారం కోసం కార్పొరేషన్ ఎండి గౌస్ పీర్ ని సంప్రదించాలని కోరారు. ట్రైనింగ్ అయిపొయి మిగిలి ఉన్న యువతకు స్వయం ఉపాధి క్రింద మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా,బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఉపాధి అవకాశాలను ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని స్పష్టం చేశారు.

లో ఓల్టేజి సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పీలేరు : పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న లో ఓల్టేజి సమస్యను పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు అధికారులను కోరారు.పీలేరు మండలంలోని గురువారం పీలేరు మండల వైస్ ఎంపీపీ హరితా వెంకట రమణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యురాలు శిరీష మాట్లాడుతూ పట్టణంలోని పద్మావతి నగర్, నాగిరెడ్డి కాలనీ ప్రాంతాల్లో లో ఓల్టేజీ సమస్య ఉందని, కొత్తగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. ట్రాన్స్కో ఏఈ మహమ్మద్ ఇలాహి స్పందిస్తూ పట్టణంలో ఇండ్ల నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయని, విద్యుత్ సమస్య పరిష్కారానికి తగిన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాలు చూపితే లోపలికి సమస్యను నివారించవచ్చని అన్నారు. మరో ఎంపీటీసీ లలిత మాట్లాడుతూ పట్టణంలో కొత్తగా ఇళ్ళు నిర్మించుకునే వారు తమ ఇండ్లకు విద్యుత్ సర్వీస్ కోసం ట్రాన్స్కో కు ఆన్ లైన్ ద్వారా డబ్బులు కట్టినప్పటికీ లైన్మెన్ మధు విద్యుత్ సర్వీస్ ఇవ్వడానికి రూ.2000 చొప్పున అడుగుతున్నాడని ఆరోపించారు. ఇదేంటని ప్రశ్నించే ప్రజా ప్రతినిధుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. అతనిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైస్ ఎంపీపీ హరిత వెంకట రమణ, ఇంచార్జ్ ఎంపీడీఓ లతీఫ్ ఖాన్ మాట్లాడుతూ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో చెత్తాచెదారం నిండుకుని దుర్వాసన వెదురుజల్లుతొందని, పంచాయతీ, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో ఈ సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

గీతాంజలిలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని గీతాంజలి హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మకర సంక్రాంతిని పురస్కరించుకొని పాఠశాలలో ముగ్గుల పోటీలు, కోలాటం, గంగెద్దుల ఆట, గోళీలాట, గాలిపటాలు ఎగరవేయడం తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించినట్లు పాఠశాల చైర్మెన్ శ్రీయారెడ్డి తెలిపారు. అనంతరం పాఠశాలలో సహపంక్తి భోజనాలు ఏర్పాటుచేశారు.

ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా టీఎల్ వెంకటేష్

విశాలాంధ్ర - పీలేరు : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శిగా టీఎల్ వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాయచోటి పట్టణంలో అన్నమయ్య జిల్లా రెండవ రైతు మహాసభలు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో పీలేరు చెందిన టి ఎల్ వెంకటేష్‌ను ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. టి ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన నేను చేసిన పోరాటాలను గుర్తించి పార్టీ ఈ బాధ్యతలను అప్పగిస్తూ దానితోపాటు కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారన్నారు.

కన్న తండ్రి చేతిలో అఘాత్యానికి గురైన కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

తక్షణం ఇల్లు ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు ఆదేశం

విశాలాంధ్ర-మదనపల్లె: నిమ్మనపల్లి మండలం వెంకోజు వారి పల్లెలో నివాసముంటున్న బోయకొండ చిట్టెమ్మల ఇద్దరు కుమార్తెలపై కన్న తండ్రి బోయకొండ గత రెండు రోజుల క్రితం అఘాయిత్యానికి పాల్పడిన ఘటన అందరికీ తెలిసిందే. బాధిత కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే తన నివాసం వద్ద పరామర్శించారు. ప్రభుత్వం ఇల్లును అందించే ఏర్పాట్లు చేపట్టాలని హౌసింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ ఉచితంగా హౌసింగ్ స్కీం ద్వారా నిర్మించిన ఇల్లును ఇవ్వాలని అధికారుల ఆదేశించడంతో ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సమగ్ర భూ సర్వే : తహసిల్దార్ నిర్మలాదేవి

విశాలాంధ్ర-రామసముద్రం : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర భూ సర్వే నిర్వహిస్తున్నట్లు రామసముద్రం తహసిల్దార్ నిర్మలాదేవి తెలిపారు. గురువారం మండలంలోని కమ్మవారి పల్లి గ్రామంలో భూ సర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా నారిగానపల్లె రెవెన్యూ గ్రామాన్ని ప్రభుత్వం ఎంపిక చేసినట్లు తెలిపారు. మొత్తం 2678 ఎకరాలను సర్వే చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం ఈ సర్వేలో ఐదు టీములు ఉంటాయని ఒక్కొక్క టీం కి ఇద్దరు సచివాలయ సర్వేయర్లు ఒక విఆర్ఓ ఒక వీఆర్ఏ ఉన్నట్లు తెలిపారు .ఈకార్యక్రమంలో ఆర్ఐ వసీం మండల సర్వేయర్ నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

భూముల రి సర్వే పై రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పీలేరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం ప్రవేశపెట్టిన భూముల రీసెర్వేపై అవగాహన సదస్సు పీలేరు మండలం వేపులు బయలు పంచాయితీ పరిధిలో ఈనెల 20వ తేదీ నుంచి రి సర్వే చేపట్టనున్నట్లు సర్వేయర్ కిరణ్ మై తెలిపారు ఈ మేరకు గురువారం వేపుల బయలులో రీసర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సర్వేయర్ మాట్లాడుతూ వివిధ కారణాలతో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారం నిమిత్తం గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న భూములను ఈ సర్వే చేయనున్నట్లు ఆమె తెలిపారు రీసర్వేకి రైతులు ప్రజలు సహకరించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె తెలిపారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ : ఎస్‌టీయూ

విశాలాంధ్ర-రామసముద్రం : ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు గురువారం మండల ఎస్‌టియు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. మండలంలోని చెంబకూరు, మట్లవారిపల్లి,,రామసముద్రం, కేసి పల్లి, అరికెల, మోడల్ స్కూల్,కేజీబీవీ పాఠశాలల్లో చదివే 600 మంది విద్యార్థులకు అందించారు.ఎస్టి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి 300 మంది విద్యా ర్థులకు మండల అధ్యక్షుడు అయుబ్ ఖాన్ 200 మంది విద్యార్థులకు అన్న మయ్య జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ 50 మందికి అరికెల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మధుసూదన్ 50 మందికి తమ సొంత నిధులతో ఈ మెటీరియల్‌ను అందజేశారు. ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఎస్‌టియు ఉపాధ్యాయ సమస్యలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల చేయూతకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రూ.60 వేల ఖర్చుతో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో రూపొందించబడిన ఈ స్టడీ మెటీరియల్ అందించామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థుల్లో పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మండల ఎస్‌టియు శాఖ బహుమతులను అందిస్తామన్నారు.ఈ కార్య క్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు,విష్ణ ప్రియ, బాలసుబ్రమణ్యం, మస్తాన్ బీ, జనార్దన్ రెడ్డి గురునాథం, మండల ఎస్టియు ప్రధాన కార్యదర్శి రమాదేవి అన్నమయ్య జిల్లా నాయకులు శంకర్ ప్రకాష్ రెడ్డి జగన్నాథరెడ్డి మహీధర్ రావు నరసింహులు కేశవ్ కుమార్, బాలాజీ ,శ్రీనివాసులు, షాహిర, నరేంద్ర, దామోదరం శ్రీరాముల్ రెడ్డి, సుబ్బారెడ్డి, తిలక్ మనోహర,కుసుమ,జ్యోతి, మల్లీశ్వరి,మంజుల, తదితరులు పాల్గొన్నారు.

కప్పం కడితే తప్ప రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయలేరు :మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కప్పం కడితే తప్ప ప్రొద్దుటూరులో ఎవరు రియల్ ఎస్టేట్వ్యాపారం చేయలేము అన్న చందాన ఎమ్మెల్యే ఆయన కుమారుడు కొండా రెడ్డిలు వ్యవహరిస్తున్నారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు మండలంలోని లింగాపురం వద్ద తాళ్లమాపురం పొలం సర్వే నెంబర్లు 1075, 1076, 1077, 1078, 1079 సర్వే నెంబర్లలో 29ఎకరాల భూమి 1985లోనే ఫ్లాట్లుగా విభజించారన్నారు. అందులో 16 ఎకరాలు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి కొనుగోలు చేసి దాదాపు రూ.120కోట్ల ఖర్చు చేసి వెంచర్లు వేయడం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన భూమి చెరువుకు సంబంధించిన భూమి అని, ఎమ్మెల్యే ఆర్డీవోకు ఫిర్యాదు చేయడంతో ఆ భూమి రిజిష్టర్ కాకుండా నిలుపుదల చేయడం సుధాకర్ రెడ్డి అందులో 2ఎకరాల భూమి, లేదా 10కోట్లు డబ్బులు డిమాండ్ చేయడంతో గత 4నెలలుగా నిమ్మకాయల సుధాకర్ రెడ్డి ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. మధ్యవర్తిగా రిటైర్డ్ ఏమ్మార్వో భాస్కర్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. నేడో రేపో 6 నుండి 8కోట్లు బేరం కుదిరి డబ్బులు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజకీయ నాయకుల అక్రమార్జనకు అధికారులు సహకరిస్తున్నారన్నారు. డబ్బులు ఇస్తే ఆ భూమి సక్రమం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలని కోరారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా, కౌన్సిలర్లు వెంకట సుబ్బారెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, గరిశపాటి లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

విజయభారతి హైస్కూల్ లో సంక్రాతి సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లి : పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో బోగి మంటలు, రంగ వల్లులు, గొబ్బెమ్మలతో ముందస్తు సంక్రాతి సంబరాలు అంబరాన్ని అంటాయి. గురువారం విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన ఆరు నుండి పదవ తరగతి కి చెందిన వందలాది మంది విద్యార్థిని విద్యార్థులు ముగ్గుల పోటిల్లో పాల్గొని, తమ ప్రతిభను చాటి చెప్పారు. ఈ విద్యా సంవత్సరం లో మొదటి సారి విద్యార్థులు సైతం ముగ్గులు వేయడం లో విద్యార్థినులకు తామేమి తక్కువ కాదని ముగ్గులు వేసి నైపుణ్యాన్ని చాటుకున్నారు. విజయ భారతి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. సేతు ఆధ్వర్యంలో జరిగిన ముందస్తు సంక్రాతి వేడుకల కు ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. విజయ భారతి విద్యా సంస్థ కు చేరుకొనే మార్గం మొత్తం విద్యార్థులు వేసిన విభిన్న ముగ్గులతో ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలకగా, పాఠశాల యాజమాన్యం పుష్ప గుచ్చం, దుశ్యాలువతో సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు వేసిన ముగ్గులను ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సేతు తో కలసి వీక్షించారు. అలాగే రంగళల్లుల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులను అభినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ కొత్త ఏడాది లో వచ్చే తొలి తెలుగు పండుగ సంక్రాతి అని, పండుగ ప్రత్యేకతకు అద్దం పట్టే విధంగా వేడుకలను నిర్వహించడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని అభినందించడంతో పాటు వేడుకల్లో అట్టహాసంగా పాల్గొన్న విద్యార్థులను ప్రశంసించారు. అనంతరం సంక్రాంతి ముందస్తు సంబరాల్లో ముగ్గులు వేయడంలో ప్రతిభ కనపరిచి విజేతలు గా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండెంట్ రెడ్డి రాణి, వైస్ ప్రిన్సిపాల్ నిచిత్ర మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

టమాటో పంటలో సూది పురుగు అమెరికన్ తెల్ల దోమ ఆకుమాడు తెగుళ్లు

విశాలాంధ్ర - కలికిరి : స్థానిక మండల కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్ర కార్యాలయంలో కెవికె కార్యాలయ సమన్వయకర్త డాక్టర్ కే మంజుల ఆధ్వర్యంలో టమేటా పంటలలో సూది పురుగు అమెరికా తెగుళ్లపై అవగాహన సదస్సును నిర్వహించారు, ఈ సదస్సులో వారు మాట్లాడుతూముఖ్య సమస్యలుగా రైతుల వివరిస్తూ రసాయన మందుల మీదే పూర్తిగా ఆధారపడకుండా వాతావరణాన్ని సంరక్షించే సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వీలైనంత మేరా పాటిస్తున్నట్టు నివృత్తి చేశారు, ఇందులో ముఖ్యమైనవి జిగురు ఆటలు లింగాకర్షణ బుట్టలు బంతిని ఎరపంటగా వేయడం జీవ సిలింద్ర నాశనం లైన ట్రైకోడెర్మా సూడోమోనాస్లను డ్రిప్ ద్వారా పంటకు అందించడం మొదలగునవి చివరగా సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో పండిస్తున్న శ్రీ సదాశివ రెడ్డి కి చెందిన టమాటో పంటను శాస్త్రవేత్తలు రైతులు సందర్శించారు,ఈ సందర్భంగా కెవికె సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ వై పీరు సాహెబ్ శాస్త్రవేత్తలు అందరి తరపున రైతులకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమ నిర్వహణలో కెవికె సిబ్బంది రైతులు తదిరులు పాల్గొన్నారు.

నేడు కృష్ణాలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కృష్ణాలయంలో నేడు శుక్రవారం నాడు వైకుంఠ ఏకాదశి సంధర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకోవడానికి తగిన ఏర్పాట్లు చేశామని దేవాలయ చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్, కార్యదర్శి పాడావుల గండి ఆంజనేయులు యాదవ్ తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మార్గశిర మాసం శ్రీ మహావిష్ణువునకు ప్రీతికరమైనదని, సంవత్సరంలో వచ్చే 24ఏకాదశి తిధులలో మార్గశిర మాసంలో సూర్యుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయణంకు మారే ముందు వచ్చు ఏకాదశి తిధిని వైకుంఠ ఏకాదశి గాను, ముక్కోటి ఏకాదశి గాను పిలుస్తారన్నారు. ఈ రోజున వైకుంఠంలోని ద్వారాలు తెరుచుకుంటాయని భక్తులు నమ్మకమని వివరించారు. కావున భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొని దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

మోయడానికి మేమున్నాం : మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని చాంద్ హోల్ గేట్ నందు రాజు(63) అనే వృద్ధుడు మరణించగా, మృతదేహాన్ని గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో మలుపు టీవీ జైనుల్ భాయ్ అన్న ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం ఉదయం 9:30గంటలకు హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, కృప అగ్ని శరూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్ష్మమ్మ, సుమన్ బాబు, శ్రీరామ్, రమేష్, సురేష్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని అన్నారు.

టిటిడి దుర్ఘటన అత్యంత విషాదకరం: కాంగ్రెస్

విశాలాంధ్ర- పులివెందుల: తిరుపతిలో బుధవారం జరిగిన దుర్ఘటన అత్యంత విషాదకరమని కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డి, ధ్రువ కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు చని పోయిన వారి పవిత్రాత్మ లకు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తూ వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డిలు మాట్లాడుతూ జనవరి 8 వ తేదీ టిటిడి చరిత్రలో ఒక చీకటి రోజన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకన్లు ఇచ్చే సందర్భంగా జరిగిన తొ క్కిసలాటలో తిరుపతి బైరాగి పట్టెడు కేంద్రం వద్ద బుద్దేటి నాయుడు, మల్లిక, రజనీ, శాంతి, రాజేశ్వరి, నిర్మల అను 6 మంది చనిపోవడం,అందులో 5 గురు మహిళలు కావడం బాధాకరం అన్నారు. అధికారుల, పోలీసుల వైఫల్యం,సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తున్నా యన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృ తం కాకుండా టిటిడి యాజమాన్యం,ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అని తులసి రెడ్డి,ధ్రువకుమార్ రెడ్డి లు అన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ,ఉత్తన్న, బద్రి, వేమయ్య, నాగరాజు, వెంకటేష్, మహబూబ్ బాషా,మధార్, వినయ్,సాయి,వెంకట్,తేజ,లడ్డు,హేమంత్ ఉన్నారు.

ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన

విశాలాంధ్ర- తొండూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ రేష్మా ఆధ్వర్యంలో "ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలము లోని అన్ని గ్రామాలలో ఉన్న గర్భవతులకు ప్రత్యేక గర్భస్థ పరీక్షలు,హిమోగ్లోబిన్, రక్త పోటు, మధు మేహం పరీక్షలు నిర్వహించారు. రక్తం తక్కువ ఉన్న వారికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు అందించారు అలాగే స్కానింగ్‌లకు ఉన్నత ఆసుపత్రులకు పంపించారు రక్త హీనత నివారణ గుర్చి మరియు ఆసుపత్రి ప్రసవాల ప్రాముఖ్యత ను గురించి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు. అలాగే రక్త నివారణ కొరకు ఉచితంగా చిక్కీలను గర్భవతులకు అందచేసారు. కార్యక్రమంలో డాక్టర్ ఆరీఫుల్లా,కమ్యూనిటీ ఆరోగ్య అధికారి విజయ,హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య,హెల్త్ సూపర్వైజర్ శశికళ, స్టాఫ్ నర్సు అనూష ,ఫార్మసీ ఆఫీసర్ ఓబులేసు,ల్యాబ్ టెక్నీషి యన్ కుమారి, కమ్యూనిటీ హెల్త్ అధికారిణి లు సోమేశ్వరి, సాయి దివ్య,ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల అప్రమత్తంగా ఉండాలి



విశాలాంధ్ర- సుండుపల్లి: మండ లం ముడుంపాడు పంచాయతీ సచివాలయ పరిధిలో శుక్రవారం 104 వాహ నం ద్వారా మెడికల్ ఆఫీసర్ ఎస్ రుబీనా భాను గ్రామాల లోని రోగులకు వైద్యం అందజేశారు. ఆమె మాట్లాడుతూ హెచ్ఎమ్ పి వి వైరస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సామాజిక మాధ్యమాల ద్వారా ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి జాగ్రత్తలు పాటించాలని తెలిపినట్లు పేర్కొన్నారు, వచ్చిన రోగులకు బీపీ షుగర్ తో పాటు మందు బిళ్ళలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మునాయక్, ఆరోగ్య సిబ్బంది జి ప్రేమలత మరియు ఏ సౌజన్య ఆశా వర్కర్లు బి శ్యామల బి రెడ్డమ్మ పి జమున రాణి ఎం ఓబులమ్మ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం: చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని,ప్రతి కార్యకర్తకి అండగా ఉంటానని భరోసానిస్తూ గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు దిశా నిర్దేశం చేశారు.గురువారం పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు ఆధ్వర్యంలో మేక వారి పల్లె గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం నమోదులో రాష్ట్రంలోని అగ్రస్థానంలో నిలిచా మని, కలిసి కట్టుగా పార్టీ ప్రతిష్టతకు కృషి చేద్దామని ఈ సందర్భంగా టిడిపి శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనస య్య నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు,గ్రామ నాయకులు గంజి ఆంజనేయు లు, మేకా వెంకటసుబ్బయ్య, మేకా సుబ్బయ్య,కవటాల శ్రీహరి, సుబ్రహ్మణ్యం, హరి,వెంకటేష్, చిన్న,చంద్రబాబు, ఆదినారాయణ, అభిషేక్, నరేంద్ర, రెడ్డ య్య రవిశంకర్, రామచంద్ర,మేక కృష్ణయ్య పాల్గొన్నారు.

అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో పూజ్యులు, యుగపురుషులు, రాజ్యాంగ శిల్పి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై చేసిన సిగ్గుమాలిన వ్యాఖ్యలపై యావత్ భారతదేశం రగిలిపోతున్న తరుణంలో ప్రాంతాలకు అతీతంగా ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్న క్షణంలో కాంగ్రెస్ ప్రజా పక్షాన నిలుస్తూ ఎట్టి పరిస్థితుల్లో అమిత్ షా క్షమాపణ చెప్పాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కడప నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తక్షణమే రాజీనామా చేయాలని అంబేద్కర్ పాదాల వద్ద రాజీనామా లేఖను బండి జకరయ్య సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నరసింహులు, అబ్దుల్ సత్తార్, మల్లెం విజయభాస్కర్, సంజయ్ కాంత, కుళ్లాయప్ప, సునీల్, శ్యామలమ్మ, నాగరత్నగౌడ్, ఏకాదశి భువన్ రెడ్డి, సిరాజుద్దీన్, హరిప్రసాద్, దస్తగిరి పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలోని అద్వైతం గురుకులం,రవిచంద్ర (సిబిఎస్ఈ), గౌతం హై స్కూల్, సరస్వతిస్కూల్,పలు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వివిధ రకాల వేషధారణలో అలరిం చారు. పల్లెటూరి వాతావరణం మరిపించేలా రంగవల్లులు, భోగి మంటలు వేసి కోలాటలాడారు, పొంగల్లు వండారు. రకరకాల బొమ్మలతో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. నృత్య గీతాలతో అలరించారు. ఆటల పోటీల్లో వేషధారణలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యం ,ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అబ్బుర పరచిన రంగవల్లులు

- విజయభారతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే షాజహాన్ బాష

విశాలాంధ్ర- మదనపల్లె :- పట్టణంలోని విజయ భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థిని విద్యా ర్థులు వేసిన రంగవల్లులు అబ్బుర పరిచాయి. సొసైటీ కాలనీలోని విజయభారతి పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుక లను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు పోటా పోటీగా పాఠశాల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి వివిధ ఆకారాలలో రంగవల్లులను తీర్చిదిద్ది అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ భాష విద్యార్థులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయభారతి పాఠశాల గత మూడు దశాబ్దాలుగా పట్టణంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుస్తూ ఎంతోమంది ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. డాక్టర్ ఎన్. సేతు పాఠశాలను ఎంతో క్రమశిక్షణతో నిర్వహించడంతో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తూ పలు వురికి స్ఫూర్తిగా నిలిచా రన్నారు. ఇక్కడ చదువు కున్న విద్యార్థులు ఉన్నత స్థానాలతో పాటు విదేశా లలో కూడా మంచి ఉద్యోగాలు సాధించి మదనపల్లి పేరును ఇనుమడింప చేశారని కితాబిచ్చారు. పాఠశాలలో మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు విలువనిస్తూనే విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలుకతీస్తూ క్రమశిక్షణతో వారిని భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడంలో తమదైన ముద్ర వేసుకున్నా రన్నారు. ఇందుకు కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ అవలంబిస్తున్న విధివిధానాలే కారణమన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉట్టిని కొడుతూ అందరిని ఉత్తేజపరిచారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వల్లూరు : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో క్రికెట్ టోర్నమెంట్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు ఆడేటప్పుడు జాగ్రత్తలు తీసుకొని క్రికెట్ టోర్నమెంటును నిర్వహించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పుత్త సాయి నరసింహ రెడ్డి ,మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు వెంకట సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కొరకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షులు పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం వారి కార్యాల యంలో పలు సమస్యలతో వచ్చిన ప్రజలవద్ద నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారం కొరకు సంబం ధిత అధికారులకు పంపి సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు పంపి ప్రజల నుండి వచ్చిన వినతులను చదివి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి గురువారము కడప నగర ప్రజల కొరకు వారి సమస్యల కొరకు ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఎవరైనా ఎటువంటి సమస్య ఉన్నట్లయితే ప్రజాదర్బార్ రావచ్చని కోరారు. ప్రజలు వారి సమస్యలు పరిష్కారం అవుతున్నందున ప్రజా దర్బార్ కు ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరవుతున్నారని తెలిపారు.